Vol/సంపుటి: 1 | No./సంచిక: 330 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in గురువారం, 29 జూన్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

హైటెక్ రాష్ట్రంలో ఇదేం పద్ధతి



కమ్మ, వెలమ సంఘాలకు భూముల కేటాయింపుపై హైకోర్టు స్టే

ఇదో రకమైన భూ కబ్జానే అని వ్యాఖ్య

ప్రభుత్వమే కులాలను పెంచి పోషిస్తుంది?

అణగారిన వర్గాలకే భూ కేటాయింపులు ఇవ్వాలని రాజ్యాంగంలో ఉంది

21వ శతాబ్దంలో ఇలాంటి విధానాలు సరికాదు

కుల సంఘాలకు భూములు కేటాయింపు పిల్‌పై హైకోర్టులో వాడివేడి వాదనలు

హైదరాబాద్,జూన్28(యదార్థవాది)కమ్మ, వెలమ సంఘాలకు భూములు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబరు 47పై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. 2021లో కమ్మ, వెలమ కుల సంఘాలకు చెరి ఐదు ఎకరాల భూములు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. బలమైన కులాలకు భూకేటాయింపులు సరికాదంటూ ప్రొఫెసర్ ఎ.వినాయక్ రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ తుకారాంజీ బెంచ్ విచారణ చేపట్టింది. ప్రభుత్వమే కులాలను పెంచి పోషిస్తుందా హైటెక్ రాష్ట్రం తెలంగాణలో ఇదేం పద్ధతి? 21వ శతాబ్దంలోనూ ఇలాంటి విధానాలు సరికాదంటూ హైకోర్టు తీవ్ర వాఖ్యలు చేసింది. కుల సంఘాలకు ప్రభుత్వ భూములను కేటాయించడం అసంబద్ధమైన విధానమని న్యాయస్థానం పేర్కొంది. సమాజంలో అణగారిన వర్గాలకే ప్రభుత్వాలు భూములను కేటాయించాలని రాజ్యాంగంలో ఉందని హైకోర్టు దర్శనం వెల్లడిరచింది. ఇలాంటి కేటాయింపులు కూడా హూ ఆక్రమణల కిందకే వస్తాయని పేర్కొంది. కులాల వారీగా భూముల కేటాయింపును తప్పుబట్టిన కోర్టు. ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2021లో తెలంగాణ ప్రభుత్వం కమ్మ, వెలమ సంఘాలకు ఖానామెట్ లో ఐదు ఎకరాల చొప్పున భూమి కేటాయించింది. దీనిపై కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి హైకోర్టులో వేసిన పిల్ పై సిజె

మిగతా 2లో..

దత్తపుత్రుడిలా భార్యలను మార్చలేము

- పెళ్లి బంధాన్ని రోడ్డుపైకి తీసుకు రాలేము
- అతడిలా లారీ ఎక్కి తిట్టేంత దిగజారలేము
- టిడిపి అంటే తినుకో దండుకో పంచుకో..!
- కురుపాం సభలో చంద్రబాబు, పవన్‌ను ఏకిన జగన్
- అమ్మ ఒడి కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ

పార్వతీపురం,జూన్28(యదార్థవాది) టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లపై ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుదవారం పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో ఏర్పాటు చేసి వేదిక మీదనుంచి సిఎం జగన్ బటన్ నొక్కి జగనన్న అమ్మఒడి నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఏ రోజు మేం అధికారం కోసం వెంపర్లాడలేదు.. పొత్తుల కోసం పాకులాడలేదు. దత్తపుత్రుడిలా నోటికొచ్చినట్లు తిట్టలేం. వాళ్లకు అధికార మంటే దోచుకోవడం, దాచుకోవడం, తినుకోవడం. 2014 ఎన్నికల్లో చంద్రబాబుకు దత్తపుత్రుడు మద్దతు తెలిపాడు. ఎన్నికల తర్వాత చంద్రబాబు మోసం చేస్తే దత్తపుత్రుడు ఎందుకు ప్రశ్నించలేదు. దత్తపుత్రుడు.. ఓ ప్యాకేజీ స్టార్ ఇప్పుడు లారీ ఎక్కాడు. వారాహి అనే లారీ ఎక్కి నోటికొచ్చినట్లు తిడుతున్నాడు. దత్తపుత్రుడు మామూలుగా మాట్లాడడు. పూనకం వచ్చినట్లు ఊగిపోతూ మాట్లాడుతాడు. చెప్పుతో కొడతానంటాడు.. తాట తీస్తానంటాడు. దత్తపుత్రుడి నోటికి అదుపులేదు, నిలకడా లేదు. దత్తపుత్రుడిలా నాలుగేళ్లకో సారి భార్యలను మార్చలేం. పెళ్లిబంధాన్ని రోడ్డుపైకి తీసుకురాలేం. ఇవన్నీ దత్తపుత్రుడికే పేటెంట్' అని ఎద్దేవా చేశారు. పవన్ కల్యాణ్ వాహనాన్ని లారీతో పోల్చారు. దత్తపుత్రుడు , ప్యాకేజీ స్టార్ ఇప్పుడు ఓ లారీ ఎక్కాడు. వారాహి అనే లారీ ఎక్కి ఇష్టం వచ్చినట్టు తిడుతున్నాడని మండిపడ్డారు. దత్తపుత్రుడిలా మనం బూతులు తిట్టలేం. నాలుగేళ్లకోసారి భార్యలను మార్చలేమని చెప్పుకొచ్చారు. పెళ్లి అనే బంధాన్ని రోడ్డుపైకి తీసుకురాలేం. ఇవన్నీ దత్తపుత్రుడికే పేటెంట్ అని విమర్శించారు. టీడీపీ అంటే తినుకో దోచుకో పంచుకో అని పేరు చెప్పారు. ప్రజలకు ఇంత మంచి చేస్తుంటే చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నారని, అబద్ధాలు, మోసాలతో మళ్లీ ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షసులతో మనం యుద్ధం చేస్తున్నామని యుద్ధంలో వారి మాదిరిగా మనకు దత్తపుత్రుడు లేదు. అబద్ధాలను పదే పదే చెప్పి భ్రమ కలిగించే మీడియా లేదన్నారు. రాష్ట్రంలో రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం. మీ బిడ్డ తోడేళ్లను నమ్ముకోలేదు, దత్తపుత్రుడిని నమ్ముకోలేదు. జరగబోయే కురుక్షేత్రంలో మీ బిడ్డకు మీరే అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. తన 45 ఏళ్ల రాజకీయంలో

మిగతా 2లో..

రాష్ట్రంలో మరో రెండు కొత్త మండలాలు

రెవెన్యూ శాఖ నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్,జూన్ 28(యదార్థవాది) రాష్ట్రంలో కొత్తగా మరో రెండు మండలాలు ఏర్పాటుకాను న్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంగా ఏర్పాటైంది. ఈ మేరకు కొత్తపల్లి గోరి మండలాన్ని ఏర్పాటు చేస్తూ రెవెన్యూశాఖ బుధవారం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తపల్లి గోరి మండలం ఏర్పాటుకు గత జనవరిలో ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి అభ్యంతరాలు, వినతులు స్వీకరించి.. వాటిని

మిగతా 2లో..

భవిష్యత్‌కు గ్యారెంటీపై తెలుగుదేశం కార్యక్రమం

ప్రణాళికలు సిద్ధం చేస్తున్న చంద్రబాబు

అమరావతి,జూన్ 28 (యదార్థవాది) భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజల్లోకి వెళ్లేందుకు చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వచ్చే నెల మొదటి లేదా రెండో వారం నుంచి భవిష్యత్‌కు గ్యారెంటీపై జిల్లాల్లో చంద్రబాబు పర్యటనలకు సిద్ధమవుతున్నారు. యువగళం పాదయాత్ర ఒకవైపు మరోవైపు భవిష్యత్‌కు గ్యారెంటీపై చంద్రబాబు ప్రచార యాత్రలు ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మరోవైపు రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం టీడీపీజాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు మొదలుపెట్టారు. అన్ని నియోజకవర్గాలకు ఇన్చార్జులను నియమించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. నేతల గ్రాఫ్‌పై సమీక్షలు నిర్వహిస్తున్నారు. కొన్ని స్థానాల్లో నెలకొన్న ప్రతిష్టంభనకు ముగింపు పలకాలని చంద్రబాబు నిర్ణయించారు. ఓ వైపు అసెంబ్లీ ఇంచార్జులతో రెండో దఫా రివ్యూలు, మరోవైపు ఆయా స్థానాల్లో ఇంచార్జుల నియామకాన్ని చంద్రబాబు వేగవంతం చేశారు. ఇప్పటికే 43 అసెంబ్లీ ఇంచార్జులతో రెండో దఫా సమీక్షలు ముగిసాయి. ఇంచార్జుల నియామకంపై కొన్ని స్థానాల్లో నెలకొన్న ప్రతిష్టంభనకు ముగింపు పలుకుతూ నిర్ణయాలు

మిగతా 2లో..

పీవీ సంస్కరణలతో దేశం సుభిక్షం

మాజీ ప్రధాని పీవీ సేవలను స్మరించుకున్న కేసీఆర్

2లో..

త్రిపుల్ ఆర్ చుట్టూ రైలు

- ఎంఎంటీఎస్ రెండో దశకు రూ.330 కోట్లు
- కేంద్ర నిధులతో ఘట్‌కేసర్ రాయగిరి వరుకు ఎంఎంటీఎస్
- ట్రిపుల్ ఆర్ వెంటే రైలు కారిడార్
- ప్రాజెక్ట్ సర్వే కోసం 14 కోట్లు కేటాయింపు
- బండి సంజయ్ మార్పు లేదన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 28 (యదార్థవాది) హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్రేజీ ప్రాజెక్టును ప్రకటించారు. హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రైలు ఏర్పాటుకు కేంద్రం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు సర్వే కోసమే రూ.14 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడిరచారు. బుధవారం ఆయన ఢల్లీలో మాట్లాడుతూ ఇప్పటికే

మిగతా 2లో..

ఏపీకి రూ.9,574 కోట్ల రుణానికి కేంద్రం అనుమతి

2లో..

ఈటలకు భద్రత పెంపు

సమీక్షించాలని డీజీపీకి మంత్రి కేటీఆర్ ఆదేశం

హైదరాబాద్,జూన్28 (యదార్థవాది) ఈటల తనకు ప్రాణహాని ఉందని అన్నారో లేదో.. మంత్రి కేటీఆర్ ఆయన భద్రతపై ఆరా తీశారు. రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్‌కు ఫోన్ చేశారు. ఈటల భద్రతపై సీనియర్ ఐపీఎస్‌తో వెరిఫై చేయించాలని డీజీపీకి కేటీఆర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం సెక్యురిటీ పెంపు వార్తల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపునే సెక్యూరిటీ ఇవ్వాలని కేటీఆర్ సూచించారు. తనను చంపేందుకు కుట్ర జరుగుతోందన్న ఈటల మాటల నేపథ్యంలో భద్రత పెంపుపై డీజీపీ సమీక్ష చేయనున్నారు. ఇదిలావుంటే భద్రతకు

మిగతా 2లో..

రాష్ట్రంలో రూ.225 కోట్లతో టీసీఎల్ యూనిట్

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వెల్లడి

2లో..

న్యాయి. ఇరిన్ మండలి ఏర్పాటుతో మండలాల సంఖ్య 28కి చేరనున్నది. అలాగే చెనుమకొండ జిల్లాలోని రెండు గ్రామాల బదలాయింపునకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయ్యింది. చెనుమకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామాన్ని సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలానికి బదిలీ చేసింది. అలాగే వేలేరు మండలం ఎర్రబల్లి గ్రామాన్ని అదే జిల్లాలోని భీమదేవరపల్లి మండలానికి బదలాయించింది. అభ్యంతరాలు, వినతులకు పక్షం రోజుల గడువు ఇస్తూ రెవెన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

హైటెక్ రాష్ట్రంలో ఇదేం పద్ధతి

మొదటిపేజీ తరువాయి..

బెంచ్ ఐదవారం విచారించింది. అణగారిన వర్గాలకు భూములు ఇస్తే అర్థం చేసుకోవచ్చునని, కాని, బలమైన కుల సంఘాలకు భూములు ఇవ్వరని ఎందుకని బెంచ్ ప్రశ్నించింది. ఇలా భూములు కేటాయించరని కూడా ఒక విధమైన కట్టాసి అని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా సాయినిధి పౌండేషన్ కు ప్రభుత్వం కేటాయించిన భూమి రద్దును హైకోర్టు గర్హ చేసింది. భూ కేటాయింపునపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు స్టే కొనసాగుతుందని వెల్లడించింది. కౌంటర్ దాఖలు చేసేందుకు కమ్ర సంఘానికి కోర్టు అనుమతి ఇచ్చింది. తదుపరి విచారణను ఆగస్టు 2వ తేదీకి వాయిదా వేసింది.

భవిష్యత్‌కు గ్యారెంటీపై

తెలుగుదేశం కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నారు. సత్రివపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి కన్నా లక్ష్మీ నారాయణను ఇంచార్జిగా నియమిస్తూ కొద్ది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఇదీవల జీడీ నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా పీఎం రాహుల్, పూతలపట్టుకు కరికిరి మురళీ మోహన్‌ను నియమించారు. వర్ల పోరు ఉన్న స్థానాలపై చంద్రబాబు ఫోకస్ పెట్టారు. గోపాలపురం నియోజకవర్గంలో పార్టీ నేతల మధ్య విభేదాలకు ముగింపు పలకనున్నారు. గోపాలపురం ఇంచార్జ్ వెంకటరాజు, పార్టీ నేత బాపిరాజులను వర్చువల్ క్లాస్‌కు పిలుపించారు. మరోవైపు పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టారు. కాగా గురువారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఎస్ నాయుడు టీడీపీలో చేరనున్నారు

ఏపీకి రూ.9,574 కోట్ల

రుణానికి కేంద్రం అనుమతి

న్యూఢిల్లీజూన్ 28(యదార్థవాది) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో సవరాహ ప్రకటించింది. రూ. 9,574 కోట్ల రుణాలు ఏపీ తీసుకునేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. విద్యుత్ రంగ సంస్కరణలను వేగవంతం చేసేందుకు రాష్ట్రాలకు ఆర్థిక ప్రోత్సాహకాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 12 రాష్ట్రాలు విద్యుత్ రంగంలో సంస్కరణలకు గాను రూ. 66,413 కోట్ల అప్పులు తీసుకునేందుకు కేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యుత్ రంగ సంస్కరణల కోసం 2023`24లో రూ. 1,43,332 కోట్ల రుణాలు తీసుకునేందుకు కేంద్ర పరిశీలనలో ఉంచింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిమితికి మించి విద్యుత్ రంగ సంస్కరణలను వేగవంతం చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ పినియోగం ద్వారా ఆదాయం పెంచడానికి, విద్యుత్ రంగంలో సంస్కరణల అమలును వేగవంతం చేసేందుకు రాష్ట్రాలకు కేంద్ర సహాయ ప్రోత్సాహకాలను ప్రకటించింది.

పివి సంస్కరణ లతో దేశం సుభిక్షం

హైదరాబాద్ జూన్28(యదార్థవాది) క్లిష్ట సమయంలో దేశాన్ని కాపాడిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నాడు పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలే నేడు దేశ ప్రజలు అనుభవించలోకి వచ్చాయని చెప్పారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 102వ జయంతి సందర్భంగా ఆయన సేవలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. పలు సంస్కరణలతో భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడారని తెలిపారు. పీవీ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ బీవీ, మన పీవీ అని చెప్పారు. పీవీ స్మారక్తి దేశానికున్న విశిగా ముందుకు సాగుతామని సీఎం కేసీఆర్ అన్నారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల అభివృద్ధి ఫలాలు మనం అనుభవిస్తున్నామని ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ వాణీదేవి అన్నారు. పీవీ జయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. హైదరాబాద్‌లోని ఆసెంబ్లీ ఆవరణలో ఉన్న శానస మండలిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలి చిఫ్మూల్ చైర్మన్ బండ ప్రకాశ్, పీవీ కుమార్తె ఎమ్మెల్సీ వాణీదేవి, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి చిఫ్మూల్ చైర్మన్ బండ ప్రకాశ్ మాట్లాడుతూ దేశంలో అనేక సంస్కరణలు తెచ్చిన గొప్ప నేత పీవీ నరసింహారావు అన్నారు. ఆయన ఆలోచన విధానంతో దేశానికి మార్గం చూపారని చెప్పారు. పీవీకి కాంగ్రెస్ పార్టీ తగిన గౌరవం ఇవ్వలేదని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు.

తెలంగాణలో

రూ. 225కోట్లతో టిసిఎల్ యూనిట్

హైదరాబాద్,జూన్28(యదార్థవాది)తెలంగాణలో మరో పెద్ద కంపెనీ పెట్టుబడి పెట్టబోతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ అయిన టిసిఎల్ తెలంగాణలో పెట్టుబడుల పెట్టేందుకు ముందుకు వచ్చింది. ముందుగా రూ.225 కోట్ల పెట్టుబడితో తన యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నది. దాంతో రాష్ట్రంలో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభ్యంకానున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విటర్ ద్వారా వెల్లడిరచారు. 'ప్రపంచంలోనే అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ అయిన 'టిసిఎల్ తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానిస్తుండటం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ కంపెనీ ఏర్పాటు చేయబోతున్న మానవ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌లో వాషింగ్ మెషీన్‌లను ఉత్పత్తి చేయనున్నది. భవిష్యత్తులో రిఫ్రిజిరేటర్‌లను కూడా ఉత్పత్తి చేసే ప్రణాళికలో కంపెనీ ఉన్నది' అని మంత్రి ట్విటర్‌లో పేర్కొన్నారు. 'ముందుగా సుమారుగా రూ.225 కోట్లతో యూనిట్‌ను ప్రారంభించనుంది. దాంతో రాష్ట్రంలో 500 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. భవిష్యత్తులో కంపెనీని మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయి. కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్ ప్రారంభించనున్న రెసోశెట్ సంస్థకు అభినందనలు' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

త్రిపుల్ ఆర్ చుట్టూ రైలు

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ కు ప్రతిపాదిని ఆర్ఆర్ఆర్ తో పాటు ఈ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు వల్ల హైదరాబాద్‌కు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డును సమాంతరంగా రైల్వే ప్రాజెక్ట్ ఉంటుందని అన్నారు.ఈ తరహా ప్రాజెక్టు దేశంలోనే మొట్ట మొదటిది అని కిషన్ రెడ్డి చెప్పారు. రైలు కనెక్టివిటీ లేని ప్రాంతాలకు ఔటర్ రైలు ద్వార్ ద్వారా మేలు జరుగుతుందని తెలిపారు. దాదాపు 350 కిలో మీటర్ల ఆర్ఆర్ఆర్ రోడ్డు రాష్ట్రంలోని చాలా జిల్లాలను కలుపుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు రూ.26 వేల కోట్ల రూపాయల భర్చు అవుతుందని అన్నారు. భూసేకరణకు 50 శాతం భర్చు కేంద్రమే భరించాలని రిక్వేస్ట ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పవరాల అన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి అందించామని అన్నారు. ఇందులో భాగంగా భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించామని అన్నారు. రైలు మార్గం ఎలా ఉండాలనే దానికి 99శాతం ఆమోదం లభించిందని చెప్పారు.రెండో దశలో భాగంగా దీనిని పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. ఎంఎంటీఎస్ రెండో దశకు రూ.330 కోట్ల కేటాయింపుతో పాటు, కింద నిధులతో పురోకేటర్ రాయగిరి వరకు ఎంఎంటీఎస్ రైలు ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి హోదాలో బాధ్యతలను స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీకి వచ్చిన కిషన్ రెడ్డి.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించారు. ముఖ్యంగా మూసీ ప్రక్షాళన, మెట్రో రైలు విస్తరణ, ఎంఎంటీఎస్ రెండో దశ, ఆర్ఆర్ఆర్ తో పాటు ఈ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు వల్ల హైదరాబాద్‌కు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డును సమాంతరంగా రైల్వే ప్రాజెక్ట్ ఉంటుందని అన్నారు.ఈ తరహా ప్రాజెక్టు దేశంలోనే మొట్ట మొదటిది అని కిషన్ రెడ్డి చెప్పారు. రైలు కనెక్టివిటీ లేని ప్రాంతాలకు ఔటర్ రైలు ద్వార్ ద్వారా మేలు జరుగుతుందని తెలిపారు. దాదాపు 350 కిలో మీటర్ల ఆర్ఆర్ఆర్ రోడ్డు రాష్ట్రంలోని చాలా జిల్లాలను కలుపుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు రూ.26 వేల కోట్ల రూపాయల భర్చు అవుతుందని అన్నారు. భూసేకరణకు 50 శాతం భర్చు కేంద్రమే భరించాలని రిక్వేస్ట ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పవరాల అన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి అందించామని అన్నారు. ఇందులో భాగంగా భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించామని అన్నారు. రైలు మార్గం ఎలా ఉండాలనే దానికి 99శాతం ఆమోదం లభించిందని చెప్పారు.రెండో దశలో భాగంగా దీనిని పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. ఎంఎంటీఎస్ రెండో దశకు రూ.330 కోట్ల కేటాయింపుతో పాటు, కింద నిధులతో పురోకేటర్ రాయగిరి వరకు ఎంఎంటీఎస్ రైలు ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి హోదాలో బాధ్యతలను స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీకి వచ్చిన కిషన్ రెడ్డి.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులపై కేంద్ర మంత్రులతో చర్చించ

స్థానంలో డాక్టర్ ఆర్.రెడ్డి నియామకం పై హైకోర్టు స్టే విధించింది. ఎలాంటి విద్యార్హతలు గానీ సాధారణ ట్రాన్స్‌ఫర్స్ నిబంధనలు ప్రకారం గానీ చూపకుండా తన స్థానంలో మరో వ్యక్తి నియామకం పై డాక్టర్ శ్రీహరి హైకోర్టును ఆశ్రయించారు.ఈ మేరకు పిటిషన్ స్వీకరించిన హైకోర్టు విచారణ జరిపి ఆర్.ఆర్.రెడ్డి నియామకం చెల్లదు అని ఆదేశాలు ఇచ్చింది.దీనితో తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ శ్రీహరినే కొనసాగిస్తూ హైకోర్టు ఆర్డర్ ను పాస్ చేసింది. డాక్టర్ శ్రీహరి కొనసాగింపు పై జిల్లా ఆరోగ్య శాఖ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

కరుణాపురం చర్చికి.. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

హన్మకొండ, జూలై 28 (యుదార్థవాది): జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ మందిరంలో 40 వేల మంది ఏకకాలంలో ప్రార్థనలు చేసేట్లు అతిపెద్ద చర్చి నిర్మాణం చేశారు. ఈ నిర్మాణం చేసినందుకు దెన్నీ కె.జెడెన్ ఫీస్ 2023 అవార్డు ను అమెరికన్ మల్టీ ఎథ్నిక్ కోయలిషన్, ఏడవ కాంగ్రెషనల్ మల్టీ ఎథ్నిక్ అడ్వైజరీ టాస్క్ ఫోర్స్ అమెరికా దేశంలో సోషైటీ ఆఫ్ క్రైస్ట్, ైసెంటెంట్, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీ, ఫౌండర్ రెవ. డాక్టర్ సంగాల పాల్సన్‌రాజ్‌కు అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పాల్సన్‌రాజ్ మాట్లాడుతూ అవార్డ్ ప్రదానం చేసి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుండి ఈ అవార్డు రావడం పట్ల సోసైటీ ఆఫ్ క్రైస్ట్ జనరల్ సెక్రటరీ రెవ.డాక్టర్ జయప్రకాశ్ గోపు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీవాణి ట్రస్ట్ నిధులపై శ్వేత పత్రం

తిరుపతి, జూన్ 28 (యుదార్థవాది): తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన శ్రీవాణి (ట్రస్ట్ నిధులపై సృష్టమైన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, భక్తుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత టిటిడి అధికారులపై ఉందని, అధికారులకు స్థానిక బిజెపి నాయకులు గొంతు పెదుతున్నారని ఇలాంటి తరుణంలో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తాయని తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం మునిశేఖర్ రాయల్, ఆముదాల తులసి రామ్, రామ్మూర్తి రాయల్, త్యోతి కుమార్, ప్రభాష్ ,గోవింద రాజ్ ఖన్నా శేఖర్ లతో కలసి మహేష్ మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్ నిధులపై శ్వేత పత్రం ఇచ్చిన టిటిడి మొత్తం ఎన్ని అవి ఆఫ్ లైన్ లో ఎన్ని ఇచ్చారని ఆన్లైన్ లో ఎన్ని ఇచ్చారని, వీటి కాలాలకు మహాద్వార సొమ్ము క్షుణ్ణంగా దుదల చేయాలని, తమతో పాటు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తే టీటీడీ రిలీజ్ చేసిన శ్వేత పత్రంలో వాస్తవాలు లేవన్నారు. వాస్తవంగా ఆన్ లైన్‌లో ఎంతమంది, ఆఫ్లైన్ లో ఎందరు భక్తులు శ్రీవారిని దర్శనం చేసుకున్నారని, సంబంధిత 850 కోట్ల నిధులపై శ్లీన్ చిట్‌గా శ్వేత పత్రం విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే కెపి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

కుత్బుల్లాపూర్, జూన్ 28 (యుదార్థవాది): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం 125 డివిజన్ కైసర్ నగర్ కు చెందిన బిజెపి కార్యకర్తలు 200 మంది బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్‌నమక్షంలోచింతలోనిఎమ్మెల్యే కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నాయకుడు షేక్ ఆబిద్ ఆధ్వర్యంలో దెరగల్ శ్యామ్ మరియు ముత్త స్వామి క్యాందం బిజెపి నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువాలు కప్పి ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూముఖ్యమంత్రికేసీఆర్ నాయకత్వంలో పురపాలక శాఖమంత్రికేటీఆర్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు బీఆర్ఎస్ పార్టీలో కష్టపడేన ప్రతీ కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు ప్రభుత్వ పథకాలను పార్టీలో చేరిన కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనుసాచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు దివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లేకపోవడం ఇరుకు ఆటస్థలం. సంఖ్యకు సరిపడా గదులు లేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విద్యార్థిని విద్యార్థులు. పాఠశాల ఆవరణంలో షూస్, డ్రెస్ స్టడీ మెటీరియల్ అధిక ధరలకు అమ్ముతున్నారు. అద్దగోలు అధిక నియంత్రణ లేని ఫీజులతో నిరుపేద తల్లిదండ్రులకు మోయలేని భారంగా మారిన బిల్లుల చదువులు.క్యాలిఫైడ్ బోధకులు కరువే బోధ నేతర సిబ్బందికి అతి తక్కువ జీతాలు చెల్లిస్తూ వెట్టికి గురి చేస్తూ క్రమబోపిడికి పాల్పుడుతూ విద్యార్థుల నుండి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. నర్సిన నియమాలు, ప్రొమాణికాలు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న గౌతమ మోడల్ పాఠశాల యాజమాన్యంపై తక్షణమే విద్యాశాఖ ఉన్నతాధికారులు సందర్శించి విద్యార్థులకు న్యాయం జరపాలని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని సమీప పాఠశాలలో సర్దుబాటు చేయాలని కార్పొరేట్ విద్యా సంస్థలకు జేసీసీ వైర్స్ చెన్నేజు (క్రీసినాసులు, అసోసేల వెంకటేష్, రవి నాయక్, రాపోలు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. గదులు, లాబరేటరీ, ైబ్రరీ, కంప్యూటర్ గదులు లేవు నర్సరీ, ఎల్కేజీ విద్యార్థులకు రంగురంగుల ఆట బొమ్మలు నర్సిన గాలి వెలుతురు కరువు. నరివడ మందినీటి సొకర్యం, శానిటేషన్ నిర్వహణ నక్రమంగా లేకపోవడం ఇరుకు ఆటస్థలం. సంఖ్యకు సరిపడా గదులు లేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విద్యార్థిని విద్యార్థులు. పాఠశాల ఆవరణంలో షూస్, డ్రెస్ స్టడీ మెటీరియల్ అధిక ధరలకు అమ్ముతున్నారు. అద్దగోలు అధిక నియంత్రణ లేని ఫీజులతో నిరుపేద తల్లిదండ్రులకు మోయలేని భారంగామారిన బిల్లుల చదువులు.క్యాలిఫైడ్ బోధకులు కరువే బోధ నేతర సిబ్బందికి అతి తక్కువ జీతాలు చెల్లిస్తూ వెట్టికి గురి చేస్తూ క్రమబోపిడికి పాల్పుడుతూ విద్యార్థుల నుండి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. నర్సిన నియమాలు, ప్రొమాణికాలు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న గౌతమ మోడల్ పాఠశాల యాజమాన్యంపై తక్షణమే విద్యాశాఖ ఉన్నతాధికారులునసందర్శించి విద్యార్థులకు న్యాయం జరపాలని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని సమీప పాఠశాలలో సర్దుబాటు చేయాలని కార్పొరేట్ విద్యాసంస్థలకు జేసీసీవైర్స్ చెన్నేజు (క్రీసినాసులు, అసోసేల వెంకటేష్, రవి నాయక్,రాపోలు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఒడిని ప్రారంభించిన మంత్రి జోగి

పామర్రు, జూన్ 28 (యుదార్థవాది) కృష్ణ జిల్లా స్థాయి అమ్మ ఒడి నగదు బదిలీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి జోగి రమేష్, పాల్గొన్న ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్,కలెక్టర్ రాజబాబు,ప్రజా ప్రతినిధులు, అధికారులు. కృష్ణ జిల్లలో లక్ష,29వేల,633మంది విద్యార్థుల తల్లుల భాతాలో 168.33 కోట్లు జమ. మంత్రి జోగి రమేష్ పెదయాత్రలో ప్రజల కష్టాలు, బాధలు మనస్సు పెట్టి కళ్లారా చూసిన జగన్ మోహన్ రెడ్డి,సీఎంగా నాటిని పరిపురిస్తున్నారు. రోడ్ల వెంబడి తిరిగి చంద్రబాబు,లోకేష్,పవన్ కళ్యాణ్, మనస్సున్న జగన్ మోహన్ రెడ్డిని ఒడిస్తామంటు పిచ్చి వాగుడు, వాగుతున్నారు.14వళ్ళ సీఎంగా పని చేసిన, ప్రజల కష్టాలను పరిపురించలేని దౌర్భాగ్యుడు చంద్రబాబు. పేదల పక్షాన కష్ట చడే జగన్ తోకిని వచ్చే పెత్తాందార్ల సంగతి తెలుస్తం. పెత్తాందార్ల కోలబ బద్దలు కొట్టే సత్తా పేద ప్రజలకు ఉంది. ప్రజల మద్దతుతో 20ఏళ్ల పాటు సీఎం గా జగన్ ఉంటారనడం లేలా తాననం. పెత్తాందార్ల పిల్లలు విదేశాలకు వెళ్లి ఇంగ్లీష్ మీడియం చదువుకోవచ్చు. కానీ పేద బడ్డాల పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదువును అద్దుకునెలా కుట్రలు. పని చేసే జగనన్న ప్రభుత్వంలోనే ప్రజలకు కావాల్సినవన్నీ జరుగుతాయి. సీఎం జగన్మోహన్ రెడ్డి మనస్సు పెట్టి రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నారు.గత ప్రభుత్వాల (టీడీ,రాజమౌళి సెట్టింగ్ లకే పరిమితం.

ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి. కార్పొరేట్ విద్యా వ్యవస్థను తలదన్నే రీతిలో ప్రభుత్వ పాఠశాలలు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం కృషి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడంలో తగ్గేదెలే అన్నట్లు సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అభినందించారు.

మోడీ పాలనను స్వాగతిస్తున్న ప్రపంచం

మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా బిజెపి ప్రచారం

రామచర్ల, జూన్ 28 (యుదార్థవాది) : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనను ప్రపంచమంతా స్వాగతిస్తుందని మహాజన్ సంపర్క్ అభియాన్ కోఆర్డినేటర్ జాది బాలారెడ్డి అన్నారు. రామచర్ల మండలం వెదిర, పానగర్ గ్రామాలలో మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా వేదిర గ్రామంలో ఇంటింటికి బిజెపి ప్రచారాన్ని 91వ బూత్ అధ్యక్షులు నాగుల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

అలాగే పానగర్ శక్తి కేంద్రం ఇంచార్జి భాస్కరాచారి ఆధ్వర్యంలో పానగర్ గ్రామంలో 89వ బూత్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాది బాలారెడ్డి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ డోర్ స్టిక్కర్లను అంటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి సపోర్ట్ చేస్తూ మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా మోదీ పరిపాలనను స్వాగతిస్తున్నారని, దేశంలో బదుగు బలహీన వర్గాలకు పేదవారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవారిని ఆదుకుంటున్న మహానుభావుడు నరేంద్ర మోదీ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్చార్జి ఎడవల్లి రాజిరెడ్డి, మంచికట్ట మహేష్, అనుపాటి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర బంది సత్యనారాయణరెడ్డి, గంగరాజు, ప్రశాంత్ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో.. 100 సీట్లతో తరగతులు

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, జూన్ 28 (యుదార్థవాది) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి 100 సీట్లతో తరగతులు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పాత కలెక్టరేట్ భవనంలో ఈ సంవత్సర ప్రభుత్వ మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ కలసి మంత్రి కొసాగుతున్న వసులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెడికల్ కళాశాల చనులు చురుగ్గా సాగుతున్నాయని, అనుకున్న సమయానికి వసులన్నీ పూర్తి చేసి తరగతులు నిర్వహిస్తామన్నారు. తరగతి భవనాలు, అందులో సౌకర్యాలు, ప్రయోగశాలలు, అధ్యాపక బృందం, విద్యుత్, వివిధ విభాగాల ల్యాబ్ లు, తరగతి గదులు, ైబ్రరీ, టాయిలెట్స్, త్రాగునీరు, పార్కింగ్, గ్రీనరీ, ఇతర మౌళిక నదుపాయాలను కలియ తిరిగి పరిశీలించారు.పాత కలెక్టరేట్ భవనం 5 ఎకరాలు, రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం 3 ఎకరాలు, మొత్తం 8 ఎకరాల సువిశాల ప్రాంగణంలో వైద్య కళాశాల నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఎదురుగా మెడికల్ కళాశాల, విద్యార్థులు,అధ్యాపకుల వసతి గృహాలు ఉండాల్సి ఉండని, అందుకోసం ప్రభుత్వం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న పాత కలెక్టరేట్ భవనం లో రూ. 9 కోట్లతో ఆధునీకరించి అక్కడ తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కళాశాల నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.166 కోట్లను మంజూరు చేసిందని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మంలో వందసీట్లతో వైద్య కళాశాల ఏర్పాటుకు ఇప్పటికే అనుమతినిస్తూ నేషనల్ మెడికల్ కమిషన్ అదేశాలు జారీచేసిందని, దీంతో ఖమ్మం జిల్లా ఆసుపత్రి వైద్య కళాశాలగా సేవలు అందించబోతోందన్నారు.ఇప్పటికే ఖమ్మం ఆసుపత్రిలో ఉన్న అధునాతన పరికరాలు, సౌకర్యాల నేపథ్యంలో ఖమ్మమే కాకుండా ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహాబూబాబాద్, సూర్యాపేట, ఏపీలోని సరిహద్దు జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం రోగులు వస్తున్నారని, దీంతో ఖమ్మం మెరుగైన వైద్యానికి కేంద్రంగా ఇప్పటికే గుర్తింపు పొందిందని, రానున్న రోజుల్లో ఖమ్మం వైద్య రంగానికి హబ్ గా నిలువనుందన్నారు.కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం అనుమతి లభించిన దరిమిలా తరగతులు నిర్వహణకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ైవర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నుడా ైవర్మన్ బచ్చు విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, వైద్యాధికారులు,ప్రజా ప్రతి నిధులు కార్పోరేటర్లు కర్నాటి కృష్ణ, బి.జి.క్లైమెంట్, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి గురైన గండి పెళ్లి గౌరవెల్లి ప్రాజెక్టు

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు

హుస్నాబాద్ (యుదార్థవాది): గండిపల్లి గౌరవెల్లి ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్నాయి నేను ఇక్కడే కుర్చీ వేసుకుని నిర్విస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతానికి సందర్శించినప్పుడు ఈ ప్రాంత ప్రజలు ప్రాజెక్టు యొక్క జాప్యాన్ని అడిగినందుకు విసుకుని వెళ్లారు మీకు అందరికీ తెలుసు దశాబ్ద కాలం గడిచిన ఇంకా పూర్తి కాలేదని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుల నీట్ నింపుతామన్న ప్రభుత్వం ఇప్పటికి కాలువలు తవ్వకుండా రైతుల వ్యవసాయానికి నీరు ఎలా అందిస్తారని ప్రశ్నించారు ఇప్పటికైన పనులను మేగవంతం చేసి కాలువల ద్వారా సాగు నీరు అందించినట్టయితే రైతులు సంతోషించేవారు వినోద్ కుమార్ ఎంపీగా ఐదు సంవత్సరాలు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు గా ఐదు సంవత్సరాలు మొత్తం పది సంవత్సరాల కాలంలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ఎంతవరకు చేశారు మీ పాలనలో ఏదైనా చిన్న అభివృద్ధి కార్యక్రమాలు గాని బడి గుడి రోడ్డు అన్నుతి ఏదైనా కానీ ఐదు సంవత్సరాలు ప్లానింగ్ బోర్డు అధికారిగా ఉండి ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి నోచుకోలేదని గొప్పలు చెప్పుకోవడం కాదని ఏదైనా చేసి చూపించాలని కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధికి మీరు చేసే అభివృద్ధి ఏమిటో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు దశాబ్ద ఉత్సవాల పేరుపిడ ఆ పండుగని ఈ పండుగని నీట్ పండుగ ని ఇస్తి పండుగలు చేసుకుంటారు. గౌరవెల్లి తర్వాత అయినటువంటి మల్లన్న సాగర్ కొండ పోచమ్మ రంగనాయక సాగర్ ప్రాజెక్టులు పూర్తి అయ్యాయేలా ఈ ప్రాంత ప్రాజెక్టులో నిర్లక్ష్యాన్ని ఎందుకు గురవుతున్నాయి ఇప్పటికైన అసత్య పదజాలం మానుకొని అభివృద్ధి చేసి చూపించాలి అన్నారు ఓ రైతుకి ఫోన్ చేసి తెలుసుకోగా పంట నష్టం కింద ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తాను అన్న ప్రభుత్వం మొదటి విడతగా 1600 ఇచ్చారని తెలిపారు చేతులు దులుపుకున్నారని రెండో విడత దేవుడెరుగు అన్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిసిసి నష్టుల కేతెం లింగమూర్తి సింగిల్ విండో ైవర్మన్ బొలిశెట్టి శివయ్య హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు పలు మండలాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చల్లవల్లి గడపగడకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చల్లవల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రతి ఇంట్లోని వృద్ధుల్ని పలకరిస్తూ వాళ్ళ యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ షెన్షన్ గత ప్రభుత్వంలో ఎలా వస్తుంది ఈ ప్రభుత్వం ఎలా ఉందనే విషయాన్ని వాళ్ల ద్వారానే తెలుసుకుంటూ మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్.

-చల్లవల్లి, జూన్ 28 (యుదార్థవాది)

దేవరుప్పుల, జూన్ 28 (యదార్థవాది) : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కులాల లక్ష రూపాయల లోను మంజూరు కొరకు జనగామ జిల్లా మేరు సంఘం హడక్ కమిటీ పిలుపు మేరకు జిల్లాలో ఉన్న వివిధ మండలాల మేరు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ రాపర్తి సుధాకర్,రాపర్తి ప్రశాంత్, దీకొండ విష్ణు, జనగామ పట్టణ అధ్యక్షులు రామగిరి శ్రావణ్, జిల్లా కలెక్టర్ ఎన్ శివలింగయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు,వారు మాట్లాడుతూ బీసీ కులవత్తుల కు లక్ష రూపాయల లోన్ కోసం జిల్లాలో ఉన్న ప్రతి మేరు కులం సంఘం సభ్యులు దరఖాస్తు చేసుకున్న సందర్భంగా లక్ష రూపాయల లోన్ ప్రతి మేరు కులం సభ్యులకు అందజేయవలసిందిగా కలెక్టర్ కు వివరించారు, అనంతరం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్. రవీందర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వివిధ మండలాల గ్రామాల నుండి మేరు కుల సంఘా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వర్షాకాలం సాగుకు సన్నద్ధం..

వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులు

నారుమడులు సిద్ధం చేస్తున్న

గంభీరావుపేట, జూన్ 28 (యదార్థవాది) : వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. కొద్ది రోజులుగా అప్పుడప్పుడు ఓ మోస్తారు వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయ పనులలో, నిమగ్నమయ్యారు. పంట పొలాల్లో మోదులను తొలగించటం చెత్త చెదారం కాల్చడం భూమిలు ఎత్తు పల్లాలను బ్లేడ్ ట్రాక్టర్ల ద్వారా చదును చేయించడం వంటి పనులను చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో బోరుబావిల దగ్గర నారుమడులు సిద్ధం చేస్తున్నారు. నారు చేతికి వచ్చేందుకు నెలరోజుల సమయం పట్టడం వలన వాతావరణ పరిస్థితులను బట్టి నారుపోస్తున్నారు. ఆరుద్ర కార్తే ఆరంభంలోనే వర్షాలు కురవడంతో పుడమి తల్లి పులకించిపోతుంది. అన్నదాతలు ఆత్రంగా తడిసిన నేలలో విత్తనాలు నాటుతున్నారు. పొలాలలో దుక్కులు దున్నుతూ విత్తనాలు వేస్తున్నారు. ప్రస్తుతం కురిసిన వర్షాలతో నేలతల్లి పులకరించింది.

ఎసైని కలిసిన బీఆర్ఎస్ నేతలు

అడ్డగూడూర్, జూన్ 28 (యదార్థవాది) : అడ్డగూడూరు మండల పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజుని బిఆర్ఎస్ మండల నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఆయనతోపాటు రిపోటర్ తలపాక మహేష్ ఉన్నారు.

శాంతి భద్రతలకు ప్రాధాన్యత

అడ్డగూడూరు నూతన ఎస్సై నాగరాజు

అడ్డగూడూర్, జూన్ 28 (యదార్థవాది) : అడ్డగూడూరు మండలనికి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా మల్కాజ్గిరి సిసిఎస్ నుండి ట్రాన్సుర్ మీద వచ్చిన నాగరాజు బుధవారం అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టడం జరిగింది. మాజీ సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ బదిలీపై యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కి వెళ్లారు. ఈ సందర్భంగా నూతన సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ అడ్డగూడూరు మండలంలో శాంతిభద్రతలు కాపాడడానికి కృషి చేస్తానని, మండల ప్రజలు అన్నివేళలా పోలీస్ వారికి సహకారం అందించాలని కోరారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా ఆయనకు స్వాగతం పలికారు.

విద్యార్థులకు యువకుల తోడ్పాటు

ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి

తాండూరు, జూన్ 28 (యదార్థవాది) : బషీరాబాద్ మండల పరిధిలోని బహదూర్పూర్ గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామ యువకులు రాత పుస్తకాలు, త్రాగునీటి సీసాలు, బ్యాగ్‌లు, పెన్నులు, పెన్సిల్ లు అందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు చదువుకుంటారు కావున, నిరుపేద విద్యార్థులకు గ్రామ యువకులు తోడ్పాటు అందించడం సంతోషకరమైన విషయమని, యువకులకు పాఠశాల తరపునుండి కృతజ్ఞతలు తెలిపారు.

- ప్రతిపాదనలు పంపించినా అధికారులు నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతుందని, అధికారులు తమ పని త్వరగా పూర్తి చేసి 24 గంటల వైద్యశాల కోసం కృషి చేయాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారని తెలియజేశారు.
- హాస్టల్ వసతి కల్పించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

గంభీరావుపేట, జూన్ 28 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రాష్ట్రంలోనే తొలి కేజీ టు పీజీ ప్రాంగణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పింది. కార్పొరేట్ హంగులతో పలకతో వచ్చి పట్టాతో వెళ్లాలని సకల వసతులు నెలకొల్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు ఉన్న హాస్టల్ వసతి మాత్రం లేకపోవడంతో పక్క జిల్లాల నుండి అడ్మిషన్ల కొరకు వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు నిరాశ చెందుతున్నారు. కేజీ టు పీజీ ప్రారంభం కావడంతో ప్రైమరీ పాఠశాలలో 1తరగతి నుండి 5వ తరగతి వరకు గతంలో 179 మంది పిల్లలు ఉంటే ఇప్పుడు 115 కొత్త అడ్మిషన్లు (మొత్తం 294) తీసుకున్నారు. 6 తరగతి నుండి 10 తరగతి వరకు గ తేదాది 160 మంది విద్యార్థులు ఉండగా ఇప్పుడు మొత్తం దాదాపు 185 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్లు పొందారు. తొందరగా కేజీ టు పీజీ ప్రాంగణంలో హాస్టల్ వసతి కల్పిస్తేనే అడ్మిషన్లు తీసుకున్న పిల్లలందరూ ఉండి విద్యనభ్యసిస్తారు, లేదంటే వేరే పాఠశాలలోకి వెళ్లడానికి వెళ్లడానికి సుముఖత వ్యక్తం చేస్తారు. ఇప్పటికైనా మంత్రి కేటీఆర్, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వసతి గృహం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

హాస్టల్ సదుపాయం లేదని తెలిసింది దూర ప్రాంతాల పిల్లలకు రావడానికి ఇబ్బంది అవుతుంది. కాబట్టి మంత్రి కేటీఆర్ తొందరగా స్పందించి హాస్టల్ వసతి కల్పించాలని కోరుతున్నాం.

– బోయిని తిరుపతి, ఘనపూర్ కామారెడ్డి.

క్రికెట్ విజేతలకు బహుమతులు

క్రీడాకారులకు ప్రోత్సహం ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

తాండూరు, జూన్ 28 (యదార్థవాది) : యువకులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి యువకులు ఉన్నత స్థానంలో ఉండేందుకు పి ఎంఆర్ ట్రస్టు ద్వారా పట్నం రినీష్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు క్రీడలలో పాల్గొనడానికి తోడ్పాటు అందించడం జరుగుతుందని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి వెల్లడించారు. పీఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కుమారులు పట్నం రినీష్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఎం ఆర్ ట్రస్టు ద్వారా నెల రోజుల నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాల ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తనయుడు పట్నం రినీష్ రెడ్డి ఆధ్వర్యంలో విలియమూన్ చౌరస్తా నుండి తాండూరు పట్టణ రహదారుల మీదుగా బైక్ ర్యాలీ వేలమంది యువకులతో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. అనంతరం తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరై గెలుపొందిన పెద్దేముల్ కు ప్రథమ విజేతగా జట్టుకు రెండు లక్షలు, బషీరాబాద్ మండల పరిధిలోని మంతన్ గౌడ్ తండా జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.లక్ష నగదు రూపంలో అందించారు. మండల స్థాయి, పట్టణ స్థాయిలోని విజేత జట్లకు ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.25 వేలు నగదు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు సహాయ సహకారం అందించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. త్వరలో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పట్నం రినీష్ రెడ్డి మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములను సమానంగా భావించి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. అదేవిధంగా యువత అందరూ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొంటే, ముందు ముందు ఇంతకు రెట్టింపు కార్యక్రమాలు చేపడతానన్నారు. రాబోవు రోజుల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. తాండూర్ యువత మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, పిఏసీఎస్ చైర్మన్ రవి గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కౌన్సిలర్లు శోభారాణి, రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం, అబ్దుల్ రావూఫ్, డాక్టర్ సంపత్, ప్రజా ప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె దావఖానాకు సిబ్బంది కేటాయింపు

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ కిషోర్

కారేపల్లి, జూన్ 28 (యదార్థవాది) : కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు పల్లె దావఖానలో నూతన వైద్య సిబ్బంది కళ్యాణి రెండు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్ పల్లె దావఖానాను సందర్శించారు. పల్లె దావఖానాను పరిశీలించి బిపి పరీక్ష నిర్వహించుకున్నారు. అనంతరం సర్పంచ్ కిషోర్ మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ప్రత్యేక చొరవతో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ నియామకాల్లో భాగంగా ఏజెన్సీ ప్రాంతమైన చీమలపాడు పల్లె దావఖానకు ఒక సిబ్బందిని కేటాయించడం సంతోషకరమైన విషయం అన్నారు. కాగా చీమలపాడు ప్రాంతంలో 24 గంటల ఆసుపత్రి అవసరం ఉన్నదని ఏజెన్సీ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులతో పాటు అనేక దీర్ఘకాలిక వ్యాధుల పరీక్షలకు మండల కేంద్రానికి రావడానికి వ్యయ ప్రయాసలు చేయాల్సి వస్తుందని, ఇప్పటికే అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నామని ప్రజా ప్రతినిధులు ప్రతిపాదనలు పంపించినా అధికారులు నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతుందని, అధికారులు తమ పని త్వరగా పూర్తి చేసి 24 గంటల వైద్యశాల కోసం కృషి చేయాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారని తెలియజేశారు.

ప్రగతి నివేధన సభను విజయవంతం చేయండి

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి

అడ్డగూడూరు, జూన్ 28 (యదార్థవాది) అడ్డగూడూర్ మండల కేంద్రంలో బుధవారం రోజున తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు తిరుమలగిరిలో తలపెట్టిన తుంగతుర్తి ప్రగతి నివేధన సభకు వేలాదిగా బిఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలని అడ్డగూడూర్ మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పిలుపుంనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఈ తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియపరుస్తూనే రాబోవు ఎన్నికల సమయంలో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వెంట ,డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ వెంట నడువాలని వేడుకొన్నారు.మండల ప్రజలందరు తుంగతుర్తి ప్రగతి నివేధన సభకు సాయంత్రం మూడు గంటల వరకే సభ స్థలానికి చేరుకోవాలని అన్నారు.మండలం నుండి సభకు తరలించే విషయంలో ఆయా గ్రామాల్లోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలంతా నడుంబిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్,పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీరాముల అయోధ్య,మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్దన్ రెడ్డిబిసి సెల్ మండల అధ్యక్షులు కదారి సైదులు, బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, బాలెంల అరవింధ్,గజ్జెల్లి రవి,బాలెంల అయోధ్య,బాలెంల మధు, గూడెపు నరేష్, బాలెంల నరేందర్, పాక సింహాద్రి,బల్లెంల నరేష్,బాలెంల మహేందర్, మేకల ప్రవీణ్,చంద్రమౌళి,మహేష్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పెద్దల సహకారంతోనే ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల దోపిడీ

టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్

నిజామాబాద్, జూన్ 28(యదార్థవాది) ఇంజనీరింగ్ సీట్ల భర్తీలో 70 శాతం కన్వీనర్ కోట సీట్లను మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేయాలని టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ డిమాండ్ చేశారు. స్పాట్ కౌన్సెలింగ్ పేరుతో కన్వీనర్ కోటా సీట్లను లక్షల రూపాయలకు అమ్ముకుంటూ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అక్రమంగా డబ్బు దండుకుంటున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కానీ.. విద్యాశాఖ కానీ స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రతి ఏటా ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాల అక్రమాలను అరికట్టాలని కోరుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల సహకారంతోనే ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజుల దోపిడీకి పాల్పడుతూన్నాయనిఆరోపించారు.ఇంజనీరింగ్‌కాలేజీ యాజమాన్యాల అక్రమాలను అరికట్టాలని ఈ సందర్భంగా లాల్ సింగ్ డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు.

పహాడీషరీఫ్ దర్గా.. రోడ్డు నిర్మాణానికి 14 కోట్లు మంజూరు

హర్షం వ్యక్తం చేసిన భక్తులు

పహాడీషరీఫ్, జూన్ 28 (యదార్థవాది) పహాడీషరీఫ్ దర్గా వద్దకు వెళ్లడానికి ఏర్పాటు చేస్తున్న ర్యాంపు అభివృద్ధికి అదనంగా రూపాయలు 4 కోట్ల 65 లక్షలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంజూరు చేయడంతో మంత్రికి జల్ పల్లి మునిసిపాలిటీ మైనార్టీలు, దర్గా కమిటీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. పహాడిషరీఫ్ లోని ప్రసిద్ధ హజ్రత్ బాబా షర్ఫోద్దీన్ రహమతుల్లా దర్గా కు సీసీ రాంప్ రోడ్డు నిర్మాణానికి అదనంగా 4 కోట్ల 65 లక్షల రూపాయలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంజూరు చేయించారు. ఇప్పటికే 9 కోట్ల 60 లక్షలు మంజూరు చేయించగా, పనులు అసంపూర్తిగా ఉండటంతో దర్గా గుట్టపైకి వాహనాలు వెళ్ళటానికి వీలుగా మంత్రి అదనంగా నిధులు మంజూరు చేయించారు.దాంతో మొత్తం 14 కోట్ల 25 లక్షల రూపాయల నిధులు దర్గా రోడ్డు,గుట్టపై పార్కింగ్ తదితర సౌకర్యాల కల్పనకు ఈ నిధులు వినియోగించనున్నారు.ఈ మేరకు మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.దర్గా అభివృద్ధికి 14 కోట్ల 25 లక్షల రూపాయలు విడుదల చేయించిన మంత్రికి జల్ పల్లి మునిసిపాలిటీ మైనారిటీలు, దర్గా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

నేరాల నివారణ కోసం కార్డన్ సెర్చ్

డిఎస్పి రమణబాబు

దోర్నకల్, జూన్ 28 (యదార్థవాది) నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని మహబూబా బాద్ డిఎస్పి రమణబాబు అన్నారు .బుధవారం సీరోల్ మండల పరిధి మన్నెగూడెం గ్రామంలో డీఎస్పీ, దోర్నకల్ సిఐ ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీసు సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. అలాగే నెంబర్ ప్లేట్లు, సరైన సర్టిఫికెట్లు లేని 49 వాహనాలు, 30 కేజీల నల్ల బెల్లం బెల్ట్ షాపులో కోటర్ సీసాలు బీర్లు సీల్ చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడమే అన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనాల అన్ని సర్టిఫికెట్లను వెంట ఉంచుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కొత్తగా ప్రమోషన్ లో ఉన్న సీఐ రవికుమార్, ఎస్సై 2 శ్యామ్, ఎస్సై కానిస్టేబుల్స్ మోజోఫర్ సైదులు, బలరాం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ పొందర్ అండ్ బైర్మన్ సురభి
శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుపేదల కోసమే గృహలక్ష్మి స్కీంను ప్రభుత్వం తీసుకు వచ్చినప్పుడు స్కీములో నియమ నిబంధనలు పెట్టడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని,ఇంటి స్థలం ఉన్నవారికే ఈ స్కీం వర్తించినపుడు స్త్రీ,పురుష భేదాలు ఎందుకని,ఇంటి నిర్మాణం కోసం స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఈ స్కీము వర్తింపచేయాలని కోరారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షల రూపాయలు సరిపోవని, కనీసం ఐదు లక్షల రూపాయలు ఇస్తే ఇల్లు నిర్మాణం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిబంధనలు లేకుండా గృహలక్ష్మి స్కీం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని: గోదావరిఖని పోచమ్మ మైదానంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో రామగుండం నియోజకవర్గ ప్రజలందరికి అందుబాటు లో ఉండేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నామని బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు.హైదరాబాద్ నుండి ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ ప్రజలు గతంలో భూమి,పెళ్ళి,సంస్థ తదితర రిజిస్ట్రేషన్ల కోసం పెద్దపల్లికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని,ప్రజల అవస్థలు గమనించి రామగుండం నియోజకవర్గ ప్రజలకు రిజిస్ట్రేషన్ సౌకర్యాలు అందుబాటులో తేవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను మంజూరు చేయించానని వెల్లడించారు.బుధవారం రాష్ట్ర ల్యాండ్,రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ డ్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ను కలిసి రామగుండం మున్సిపల్ ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అనుమతులు కోరామని అందుకు మిట్టల్ ఆదేశాలు జారీ చేసారన్నారు.ఆ ఆదేశాలు స్థానిక మున్సిపల్ కమిషనర్ కు అందుతాయని, త్వరలోనే మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో సబ్ రిజిస్ట్రార్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే చందర్ తెలిపారు.

సెంట్రల్ లైటింగ్స్, డివైడర్స్ ఏర్పాటు చేయండి

తెలంగాణ లేబర్ పార్టీ డిమాండ్

గోదావరిఖని: రామగుండం మున్సిపల్ పరిధిలోని ఎఫ్ఫీఐ క్రాస్ రోడ్ నుండి ప్రగతి నగర్,మాతంగి కాలనీ,గౌతమి నగర్,సంజయ్ గాంధీ నగర్,శాంతినగర్ ను కలుపుతూ ఆర్ ఎఫ్ సి ఎల్ మెయిన్ గేట్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని బుధవారం తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఎఫ్ సీ ఐ %ఇ% రోడ్ నుండి ఆర్ ఎఫ్ సి ఎల్ మెయిన్ గేట్ వరకు రహదారి రద్దీగా మారిందని,రహదారి గుండా ఉన్న కాలనీ ప్రజలు సెంట్రల్ లైటింగ్స్ లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలకు గురవుతున్నారని,చాలా మంది మృత్యువాత పడ్డారని అన్నారు.స్థానిక కార్పొరేటర్,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఆర్.ఎఫ్.సీ.ఎల్ అధికారులతో, ఎస్టీపిసి అధికారులతో మాట్లాడి రోడ్డుకు సెంట్రల్ లైటింగ్, డివైడర్లు,సిగ్నల్ సిస్టం ఏర్పాటు చేసి ప్రజల్ని ప్రమాదాల బారి నుండి కాపాడాలని డిమాండ్ చేసారు.పది రోజుల్లో చర్యలు తీసుకోని,కార్యాచరణ మొదలు పెట్టకపోతే తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను ఏకం చేసి ఎఫ్ సీ ఐ క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో చేసి,బహిరంగ నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనగాం లింగయ్య, చిట్యాల మోహన్ రెడ్డి, చెరుకు పైడి, జి అఖిల్ వర్మ,జక్కం కవిత, పొన్నం రజిత, నూనె కనకలక్ష్మి, పెండ్లి కుమారి, మాటేటి సుగుణ, అరకోటి పద్మ, మడిపల్లి దేవమ్మ, పాతిమా, సల్మా, మేకల కొమరమ్మ, మేకల రేణుక, సంకనాల సాగరిక తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సేవలకు దారేది?

డివైఎఫ్ఐ నాయకులు

గోదావరిఖని: రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న నాయకులకు వర్షాలకు చిత్తడిగా మారిన రహదారులు కనపడటం లేదా అంటూ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య అధ్యక్షులు కొంటు సాగర్, మొగిలిచర్ల సురేష్ ప్రశ్నించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని లక్ష్మీ నగర్ వ్యాపార కేంద్ర ప్రధాన రహదారి గత మూడు రోజుల నుండి కురిసిన వర్షాలకి చిత్తడిగా మారాయని అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం రోడ్డుపైన నిరసన వ్యక్తం చేసారు.స్థానిక అధికారులు, అధికార పార్టీ నాయకులు గతంలో ఎన్నడు లేని విధంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని గొప్పలు చెప్పుకోవడమే తప్ప అత్యవసర సేవలకు కూడా వెళ్ళడానికి వీలు లేకుండా అధ్వానంగా తయారయిన రోడ్డు కనపడటం లేదా అని ప్రశ్నించారు. 42వ డివిజన్లో డ్రైనేజీ పనులను పూర్తి చేసి నెలలు గడుస్తున్నా అధికారులు రోడ్డును వేయడం మర్చిపోయారని,వెంటనే స్థానిక కార్పొరేటర్ అధికారులపై ఒత్తిడి తెచ్చి వెంటనే రోడ్డు పనులకు ప్రారంభించెలా చేయాలని డిమాండ్ చేశారు.

వ్యక్తం చేశారు. రుణమాఫీ,24 గంటల ఉచిత కరెంట్, ఉద్యోగాలు,సున్నా వడ్డీకే రుణాలు,దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ,పోడు పట్టాల పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ మోసాల చిట్ట తెల్లారుతుందని మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి ఎద్దేవా చేశారు.మోదీ పాలనలో దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని తెస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చడంతో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,గ్రామ అధ్యక్షుడు చిన్నోడు,ఉపాధ్యక్షుడు దాది రాముడు,సోషల్ మీడియా కన్వీనర్ మిద్దె శ్రీకాంత్,బేరికి లక్ష్మణ్,మండల యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, ఎస్ఎస్ యూఐ గ్రామ అధ్యక్షుడు ఉపేందర్ నాయుడు,వైస్ ప్రెసిడెంట్ దామోదర్ నాయుడు,ఎద్దుల నరేష్,డి.వెంకటేష్,ఆటో బాలస్వామి,బాపన్ పల్లి చంద్రశేఖర్,బాపన్ పల్లి వీరన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీకి కొమ్మూరి నివాళి

జనగామ జూన్ 28 (యదార్థవాది)జనగామలో మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహ రావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన పిసిసి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటురి మానవత రాయ్,అనంతరం క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్త సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవత రాయ్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఇప్పటినుంచే కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పని చేయాలని కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రతి గడపగడపకు చేరే విధంగా కృషి చేయాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన వివరించాలి అని తెలిపారు. దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చి దేశాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహారావు అని అన్నారు. పివి ఈప్రాంత వాస్తవ్యుడు కావడం గర్వకారణమన్నారు. బహుభాషా కోవిదుడు, జాతీయవాది, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కొనియాడారు. భూసంస్కరణలలో భాగంగా పేదలకు తన భూమిని పంచిన గొప్ప సంస్కర్త పీవీ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, భావితరాలకు స్ఫూర్తిగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లెల సిద్దారెడ్డి గంగం సర్పింహారెడ్డి చారబుడి దయకర్ రెడ్డి పోరెడ్డి మల్లారెడ్డి బనుక శివరాజ్ అల్లం ప్రదీప్ రెడ్డి సుంకరి శ్రీనివాస్ రెడ్డి లింగాల సర్పిరెడ్డి బచ్చన పేట ఎంపీటీసీ నల్లగొని బాల కిషన్ గౌడ్ వెంకీర్యలా ఎంపీటీసీ పరుశురాములు మున్సిపల్ వార్డు కౌన్సిలర్ ముస్తాల చందర్ ఆరేటి సిద్దిరాములు బోట్ల సర్పింగరావు పిట్టల సతీష్ ఆకుల లక్ష్మయ్య జాయ దాసరి శేఖర్ మల్లేష్ నోముల సోమయ్య బిర్రు సత్యనారాయణ నారోజు సర్పింహచారి గుగిళ్ళ సర్పియ్య దాసరి క్రాంతి అర్షద్ రహమాన్ పిక్క బీరప్ప కదారు ప్రవీణ్ మోటే మల్లేష్ కోట నాయక్ మర్రి ఓదెలు బాల్ సింగ్ అశోక్ కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షులు బక్క ప్రవర్ధన్, వైస్ ప్రెసిడెంట్ గాజుల రాజు,నిడికొండ ముచ్చాలు, యండి ఇస్మాయిల్, ఎదునురి యాదగిరి , మరిగడి శామకుర చిరంజీవి, మోహన్ రెడ్డి అమృతరెడ్డి జి.హరి, జి.కృష్ణ యండి గౌస్ నాలవల్ల అనిల్ కుమార్ పి మోహన్ రెడ్డి లింగాల రాజేందర్ రెడ్డి చెవిటి రమేష్ బన్సీలాల్ తాండ్ర కిషోర్ దండు సాయి మారబోయిన ప్రకాష్ యాదవ్ న్యాలపిల్లి విజయ్ కుమార్ బూరెల రవి ఎనగందుల జనార్దన్ దాసి వెంకటేష్ రచ్చ శ్రీను బత్తిని శివ చక్రాల సాయి ఎ ఉదయ్ శ్రీకాంత్ వేణు వెంకటేష్ సుంకరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చికిత్సకు సాయం చేయండి

బూర్గంపహాడ్ జూన్ 28 (యదార్థవాది) మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున సోంపల్లి గ్రామానికి చెందిన నడిపింటి రమేష్,సంధ్య దంపతుల చిన్న కుమార్తె ధరణి అనారోగ్యంగా వున్నందున హాస్పిటల్ కు తీసుకుని వెళ్లగా వైద్యులు వైద్య పరీక్షలు చేసి తలసీనియా వ్యాధి తో బాధపడుతుందని అలాగే కడుపులో బల్ల వున్నదని చెప్పడం జరిగింది. భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్లో ప్రతి నెలకు రెండు సార్లు రక్తం ఎక్కిస్తున్నారు . అలా రక్తం ఎక్కించని యెడల పాపకు ప్రాణహాని ఉంటుందని వైద్యులు చెప్పడం జరిగింది.వయస్సు పెరిగిన తర్వాత ఆపరేషన్ చేసి బల్ల తొలగించవచ్చు అని వైద్యులు చెప్పినందున ఇప్పుడు పాపకు 11 సంవత్సరాలు రావడంతో భద్రాచలం ప్రభుత్వహాస్పిటల్ వైద్యులు సూచన మేరకు హైదరాబాద్ లోని నీలోపర్ హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళారు.అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఈ నెల 30 వ తేదీన ఆపరేషన్ చేస్తాము, ఆపరేషన్ కు సుమారుగా రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందనీ చెప్పడం జరిగింది. నిరుపేద కుటుంబమైన రమేష్ ,తన భార్య సంధ్య కూలీ పని చేసి వచ్చే సంపాదనతో వారి పెద్ద కుమార్తెను చదివిస్తూ ,తన చిన్న కుమార్తెకు వైద్యం చేయించడానికి వారి సంపాదన సరిపోక కొంత అప్పులు చేసి మరి వైద్యం చేయిస్తున్నారు.ఇప్పుడు ఆపరేషన్ చేస్తే తన కూతురు ధరణికి పూర్తిగా నయం అవుతుంది , కానీ ఆపరేషన్ చేయడానికి కావలసిన రెండు లక్షలు లేక పోవడంతో దాతలు సహాయం చేసి తన కుమార్తె కు ప్రాణ బిక్ష పెట్టగలరని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కైపు రాజేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఆవుల శివనాగిరెడ్డి,సభ్యులు బత్తుల రామకొండా రెడ్డి (సొసైటీ డైరెక్టర్), పేరం రామిరెడ్డి , సంకా సురేష్ ,డి బాల నారాయణ రెడ్డి,బిజ్జం వెంకట రామిరెడ్డి, మూల వెంకట నాగిరెడ్డి, పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

కోరుకొండ జూన్ 28 (యదార్థవాది)ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో సమస్యలు పరిష్క రిస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం ప్రకాశం నగర్ కార్యాలయం నందు కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజేషన్, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు,పిఆర్సి,ఏర్పాటు కు ప్రభుత్వం అంగీకరించడంతో ధాంక్యూ సీఎం కార్యక్రమంలో భాగంగా నగర ఏపీ ఎన్టీవోస్ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను మర్యాదగా పూర్వకంగా కలిసి శాలువ కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన రెడ్డి ఎన్నడూ లేనివిధంగా పారా మెడికల్‌కు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులు 10 వేల మందిని క్రమబద్ధీకరించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా కాంట్రాక్టు ఉద్యోగుల గోడు పట్టించుకున్న నాథుడు లేడని,నేడు వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి చిరకాల పర్మినెంట్ ఉద్యోగం కోరికను నెరవేర్చిందన్నారు.అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన జీపీఎస్ పెన్షన్‌ను అమలు చేయడం కూడా ఒక గొప్ప నిర్ణయమని ఉద్యోగులు అడగ కుండానే పీఆర్సీ ఏర్పాటు చేశారన్నారు.వైద్య విధాన పరిషత్ లో ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న ట్రెజరీ ద్వారా వేతనాలు పొందే సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిటికెలో పరిష్కరించడం జరిగిందని ఉద్యోగ సంఘ నాయకులు ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ఎన్టీవో సంఘ అధ్యక్షులు వై వి ఎస్ నాయుడు,కార్యదర్శి ప్రవీణ్ కుమార్,సహ అధ్యక్షులు అనిల్, జేఏసీ కార్యదర్శి వేణుమాధవ్, ఉపాధ్యక్షులు మాధవరావు, దూరాన్, సత్యమూర్తి,కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు డి.చటర్జీ,రాంబాబు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఏజన్సీ మండలాల పీఎంపీల నూతన కార్యవర్గం

గోకవరం జూన్ 28 (యదార్థవాది) కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్(ది పీఎంపీ అసోసియేషన్) గోకవరం, ఏజన్సీ మండలాల నూతన కార్యవర్గ ఎన్నికలు బుధవారం గోకవరం ఎస్వీఆర్ కళ్యాణమండలంలో జిల్లా కన్వీనర్ గంగుమళ్ళ రాంబాబు అధ్యక్షతన జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి గా రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు పాల్గొని ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో నూతన కమిటీ అధ్యక్షులు గా ఎమ్ నాగేశ్వరరావు, కార్యదర్శిగా వై పవన్ కుమార్, కోశాధికారిగా డి నాగార్జున,గౌరవ అధ్యక్షులుగా పీ చిన్ని లు ఎన్నికైనారు.తొలుత రాజమండ్రికి చెందిన డెల్టా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గీతా శ్రవణ్ హాజరై మాట్లాడుతూ ఎక్కువ కాలం తలనొప్పి తో బాధ పడుతుంటే వారిని న్యూరో వైద్యనిపుణుల సలహా తీసుకుని వైద్య సేవలందించాలని అత్యవసర పరిస్థితి లలో పీఎంపీలు చేయు ప్రాథమిక వైద్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు, మాజీ కోశాధికారి జి లాజర్,జి నాని, జి వెంకటేష్, డెల్టా హాస్పిటల్ మేనేజర్ క్రాంతి కుమార్ లతో పాటు అధిక సంఖ్యలో పీఎంపీలు హాజరయ్యారు.

వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి

రాజేంద్రనగర్ జూన్ 28(యదార్థవాది)బీజేపి పార్టీ గెలుపునకు కృషి చేయడం జరుగుతుందన్నారు మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి. మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీ భాగ్యలక్ష్మి కాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేట్టు వివరించడం జరుగుతుందన్నారు. కేసీఆర్ పాలనపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో బీజేపి గెలవడం ఖాయమని దీమా వ్యక్తంచేశారు.కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు చిలుకూరి బీరప్ప ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు రాష్ట్ర జిల్లా నాయకులు మున్సిపాలిటీ వివిధ మోర్చాల కార్యకర్తలు శక్తి కేంద్ర ఇన్చార్జులు బాత్ అధ్యక్షులు ప్రచారంలో పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారం

కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్

మూసాబ జూన్ 28 (యదార్థవాది)డివిజన్ లోని ఇందిరానగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ పేర్కొన్నారు. మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తలెత్తడంతో కాలనీలో బుధవారం కాలనీ వాసులతో, సివరేజ్ సిబ్బంది తో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ ఇందిరానగర్ లో సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాలనీవాసులు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీవాసులు, సివరేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగలు జరుపు కోవాలి

ఉప్పల్ సీఐ ఆర్ గోవింద్ రెడ్డి

ఉప్పల్ జూన్ 28 (యదార్థవాది) బక్రీద్ పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో మత సామరస్యం మధ్య జరుపుకోవాలని ఉప్పల్ సిఐ ఆర్. గోవిందరెడ్డి సూచించారు. బుధవారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో మున్సిం మత పెద్దలు, ఎస్సి లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఇదే సందర్భంలో ప్రశాంతతకు భంగం కలగకుండా పండుగ జరుపు కోవాలని మత పెద్దలను కోరారు. ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సెలు శంకర్, మధుసూదన్, బుగ్గయ్య, రమేష్, ఇస్తారమ్మ , మొస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

యూనిఫాం పంపిణీ చేసిన కౌన్సిలర్ మేడికొండ

మధుర జూన్ 28 (యదార్థవాది) సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం,మధ్యాహ్న భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఏడవ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి తెలిపారు.బుధవారం మున్సిపల్ పరిధిలోని మడుపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న రెండు జతల ఏరువాక స్కూల్ యూనిఫాంని కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గరికపాటి సుజాత చేతుల మీదుగా విద్యార్థినీ, విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ,ఇటువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు.అనంతరం ఉపాధ్యాయులు ఎల్. అప్పారావు మాట్లాడుతూ,విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్,బ్యాగ్స్ త్వరలో అందించినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద వాలంటరీ వి.అశోక్ కుమార్ దాతల సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేడికొండ కిరణ్,అంగన్వాడి సిబ్బంది,ఎం డి ఎం సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మగౌరవ భవనాలు అభివృద్ధికి వేదికలు

- ఈదుల నాగులపల్లి లో కురుమ, కుమ్మరి,ముదిరాజ్ కుల సంఘాల భవనాల ప్రారంభం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం, జూన్ 28 (యదార్థవాది) ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కుల సంఘాల ఆత్మగౌరవాన్ని పెంచేలా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్లు అభివృద్ధికి వేదికలుగా నిలుస్తాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లి లో 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ముదిరాజ్, కురుమ,కుమ్మరి కుల సంఘాల భవనాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర రాజధానిలో కుల సంఘాలకు కోట్ల రూపాయలు వెచ్చించి ఆత్మగౌరవ భవనాలు నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. కులవృత్తులు కను మరుగవుతున్న ప్రస్తుత తరుణంలో.. వివిధ పథకాల ద్వారా ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని అన్నారు.దళిత బంధు దళితుల జీవితాల్లో వెలుగులు తీసుకుని వచ్చిందని,బీసీ బందు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోందని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమం, ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు నిన్ను మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. నాగులపల్లిలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ కుల సంఘాల ప్రతినిధులు తమ సాంప్రదాయ రీతిలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్,కమిషనర్ శ్రీనివాస్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్,బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి,మాజీ కార్పొరేటర్ అంజయ్య,స్థానిక కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన యాదవ సంఘం

పటాన్ చెరు, జూన్ 28 (యదార్థవాది) పటాన్ చెరు పట్టణంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా భూమి పూజ చేయించిన స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని పటాన్ చెరు పట్టణం యాదవ సంఘం సభ్యులు బుధవారం క్యాంప్ ఆఫీస్ లో కలుసుకొని శాలువాతో సన్మానించి,కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షుడు మేకల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయినా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన కృషి ఎనలేనిదన్నారు. నియోజకవర్గ ప్రజలకు, కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దగొల్ల మల్లేష్ యాదవ్,యాదవ సంఘం సభ్యులు శ్రీశైలం యాదవ్ లక్ష్మణ్ యాదవ్, విష్ణు యాదవ్, దండు మల్లేష్ యాదవ్,కె.మల్లేష్ యాదవ్ దేవయ్య యాదవ్ యాదగిరి యాదవ్,విష్ణు యాదవ్ నరసింహ యాదవ్, సురేష్ యాదవ్, కొత్తగొల్ల మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ప్రశ్నించే హక్కు లేదా

డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్

బాలాపూర్, జూన్ 28(యదార్థవాది) : అల్మాస్ గూడలో దళితునిపై బీజేపీ చేసిన దాడిని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దళితుడు ప్రశ్నిస్తే దాడులు జరుపుతున్నారని దమ్ముంటే ఇతర పార్టీలలో ఉన్న అగ్రవర్ణ నాయకులపై దాడి చేయండని బీజేపీ నాయకులకు సవాలు విసిరారు. దళితులను అవమామిస్తే ఫీటుగా ఎదుర్కొనే శక్తి తమ దగ్గర ఉందని, జ్ఞానం, తెలివితోనే సమాధానం చెపుతామని అన్నారు. ఒక బీసీ నాయకుడై ఉండి ఇటువంటి దాడులకు పురిగొల్పడం భాదాకారమని అన్నారు. సమాజంలో ప్రతిఒక్కరికి ప్రశ్నించే హక్కు దా బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించారని అన్నారు. చివరికి ఓటు అనే ఆయుధంతోనే నిమ్న వర్గాలపై దాడులను ఎదుర్కొంటామని హెచ్చరించారు.

విద్యుత్ ను.. అవసరాలు తగ్గట్టుగా వాడుకోవాలి

సిబిఐటి కళాశాలో విద్యార్థుల ఎనర్జీ వాక్

రాజేంద్రనగర్, జూన్ 28 (యదార్థవాది) : విద్యుత్‌ను మన అవసరాలు తగ్గట్టుగా వాడుకోవాలని డాక్టర్.బి.సురేష్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా సిబిఐటి కళాశాలో విద్యార్థులు అధ్యాపకులు ఎనర్జీ వాక్ చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.రవీందర్ రెడ్డి ఎనర్జీ వాక్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మనం డబ్బును ఎంత జాగ్రత్తగా ఉపయోగిస్తామో విద్యుత్తును కూడా అంతే జాగ్రత్తగా వినియోగించు కోవాలన్నారు. గృహ నివాసాలో వాడుకునే గృహోపకణాలకు అవసరం లేనప్పుడు వాటిని ఆఫ్ చేసి శక్తిని ఆదా చేయడంలో మనవంతు కృషి ఎంతో అవసరం అన్నారు. ఎనర్జీ వాక్‌లో ఇతర అధ్యాపకులు ప్రొఫెసర్లు ఉమాకాంత చౌదరి డి.కృష్ణరెడ్డి కళాశాల పి.ఆర్.ఓ డాక్టర్.జిఎన్ఆర్ ప్రసాద్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బొల్లారంలో.. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి

బొల్లారాం బిజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్

బొల్లారం, జూన్ 28 (యదార్థవాది) బొల్లారం పట్టణంలో భారీ వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయని దీంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం జరుగుతోందని పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి బొల్లారం బిజెపి పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం ఆయన బిజెపి కార్యకర్తలతో మున్సిపల్ కమిషనర్‌ని కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం పట్టణంలో భారీ వాహనాల ప్రయాణంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు తూపల్లి రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, సరస్వతి, మేఘనా రెడ్డి, ప్రవంతి రెడ్డి,అరుణ్ కుమార్, శారద, ఉదయ్ కిరణ్, మోహిత్, మోహన్,శివ,విష్ణు,రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబి కి చిక్కిన ల్యాండ్ సర్వే ఏడి..

10 వేలు లంచం తీసుకుంటూ కలెక్టరేట్లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు

మరో ఇద్దరు అధికారులపై కేసు నమోదు

నిజామాబాద్, జూన్ 28 (యదార్థవాది) నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఓ రైతు నుంచి ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ 10 వేలు రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబి డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన రైతు రాజేందర్ కు చెందిన ఐదు గుంటల భూమి నాలా కన్వెన్షన్ కోసం సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయానికి వచ్చాడు. గత 15 రోజుల నుంచి నాలా కన్వెన్షన్ కోసం తిరుగుతున్న అధికారులు పట్టించుకోలేదు. కార్యాలయంలో సూపర్డెంట్ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ రహిమ, ఏడీ శ్యాంసుందర్ నాలా కన్వెన్షన్ కోసం డబ్బులు డిమాండ్ చేశారు. ఇందులో వెంకటేష్ మూడు వేలు తీసుకోగా, రహిమ రెండు వేలు తీసుకుంది. అనంతరం ఏడి శ్యాంసుందర్ సంతకం కోసం 10 వేల రూపాయలు డిమాండ్ చేశాడు. దీంతో విసిగిపోయిన బాధితుడు రాజేందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఏడీ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఏడి శ్యాంసుందర్ 10 వేల రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా అధికారులు పట్టుకున్నారు. దర్యాప్తులో భాగంగా సూపర్డెంట్ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ రహిమ ఐదు వేల రూపాయల తీసుకున్నట్లు తేలడంతో వారిపై కేసు నమోదు చేశామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ముగ్గురిని అదుపులో కి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తామని అయన పేర్కొన్నారు.

డబుల్ ఇండ్లలో.. 50 శాతం స్థానికులకు కేటాయించాలి

మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు నందీశ్వర్ గౌడ్

పటాన్ చెరు, జూన్ 28 (యదార్థవాది) పటాన్ చెరు పట్టణంలో బిజెపి నియోజకవర్గ స్థాయిలో డబల్ బెడ్ రూమ్ లో ఇంట్లో 50 శాతం స్థానికులకు ఇవ్వాలంటూ బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు నందీశ్వర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎడ్ల రమేష్,మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకే 50 శాతం కేటాయించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. స్థానికంగా పేద రైతులు భూముల కోల్పోవడం జరిగిందని ఈ నియోజకవర్గంలో లక్షల్లో డబుల్ బెడ్ రూమ్ కు అప్లికేషన్ పెట్టుకుంటే కేవలం రెండు వేలు మాత్రమే ఇస్తానడం సిగ్గుచేటు అని చెప్పుకొచ్చారు. అనంతరం ధర్నా నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పాదయాత్రగా వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ లో బిజెపి పార్టీ తరఫున డిటి శ్రీనివాస్ గారికి మెమోరాండం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ కన్వీనర్ కొల్కూరి రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ గుప్తా, వివిధ మండలాల కౌన్సిలర్లు అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు బిజెపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సమస్యల తిష్ఠ

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల రాక కోసం బడి బయటే విద్యార్థులు

కారేపల్లి, జూన్ 28 (యదార్థవాది) : విద్యా బుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులే సమయపాలన పాటించకుండా తమ ఇష్టం వచ్చినట్లు పాఠశాలకు వస్తే వారిని చూసిన విద్యార్థులు ఎటువంటి వ్యక్తిత్వాన్ని నేర్చుకుంటారో అర్థం కాని పరిస్థితి మాణిక్యారం పాఠశాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. వివరాల్లోకి వెళితే మాణిక్యారం ప్రాథమిక పాఠశాలలో జగన్, ఇమ్మానియేల్ రాజ్ అనే ఇరువురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం పాఠశాల ప్రారంభించిన తర్వాత కేవలం జగన్ అనే ఉపాధ్యాయుడు మాత్రమే పాఠశాలలో విద్యార్థులకు ప్రార్థన నిర్వహించి పాఠాలు బోధిస్తున్నారు. మరొక ఉపాధ్యాయుడు ఇమ్మానియేల్ రాజ్ మాత్రం తమ ఇష్టానుసారంగా తొమ్మిది గంటల 36 నిమిషాలకు పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాలలో చదివే పిల్లలకు చదువు కంటే ముందుగా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సమయపాలన లాంటి అనేక అంశాలను ఉపాధ్యాయులు బోధిస్తూ ఉంటారు. పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు ఇమ్మానియేల్ రాజ్ తాను పాఠశాలకు ఆలస్యంగా రావడం విద్యార్థులకు ఎటువంటి సందేశం ఇచ్చే విధంగా ఉందో చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆలస్యంగానే విద్యార్థుల చేత ప్రేయర్ చేయించారు. కాగా ఈ పాఠశాలలో సదరు ఉపాధ్యాయుడు తీరు ఇదే విధంగా ఉండంటూ గ్రామస్తులు సైతం వాపోయారు. కాగా ప్రార్థనలో సైతం కనీసం వందేమాతరం, ప్రతిజ్ఞ చెప్పలేని విధంగా విద్యార్థులు తీరు కనిపించింది. ఇదే ఆవరణలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సైతం ఇదేవిధంగా వ్యవహరించారు. తొమ్మిది గంటల 36 నిమిషాలకు పాఠశాలకు చేరుకొని హాటాహుటిన ప్రేయర్ నిర్వహించారు. ఇదేమిటి అని అడిగిన మీడియా ప్రతినిధులతో ఒక ఉపాధ్యాయుడు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమయం తొమ్మిది గంటల 35 నిమిషాలు నేను సమయానికి వచ్చాము అని చెప్పడం గమనార్హం. పాఠశాల గదుల తాళాలు సైతం గ్రామంలోని పిల్లల వద్ద ఉండటంతో కొన్ని గదులు మాత్రమే తాళాలు తెరిచి వరండాలోనే విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం వేచి చూశారు. అందరికంటే ముందుగానే వచ్చి గదులు తెరవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నా వాటిని విస్మరించి ఖచ్చితంగా మొదటి గంట సమయానికి మేము వచ్చాము అని చెప్పడం పాఠశాలలోని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోంది. మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే వంట చేసే విద్యార్థులకు అందించాల్సి ఉండగా మండల పరిధిలోని బాజుమల్లాయి గూడెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఇంటి వద్ద నిర్వహించి పాఠశాలకు తీసుకువస్తున్నట్లు ఉపాధ్యాయుడు దేవుల పేర్కొన్నారు. పాఠశాలకు ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయుల విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ దృష్టికి తీసుకుని వెళ్ళగా స్పందించిన ఎంఈఓ ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయులను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేదిలేదనితప్పనిసరిగా వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బాజుమల్లాయి గూడెం పాఠశాలలో ఇంటి వద్ద మధ్యాహ్న భోజనం వంట చేయడం ఎంఈఓ ను వివరణ కోరగా అలా చేయకూడదని వీటి పైన పూర్తి విచారణ చేపడతామని తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఆర్మూర్, జూన్ 28 (యదార్థవాది) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విద్యారంగా సమస్యలు పరిష్కరించమని కలెక్టర్‌కి విన్నవించ వెళున్న SFI విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

పెండింగ్ సమస్యలపై కార్పొరేటర్ సమీక్ష

అధికారులకు దిశా నిర్దేశం చేసిన సింధు రెడ్డి

భారతి నగర్, జూన్ 28 (యదార్థవాది) భారతి నగర్ డివిజన్ లో అధికారులు వార్డు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సూచించారు.బుధవారం భారతి నగర్ డివిజన్ వార్డ్ కార్యలయంలో వార్డ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దశ దిశా నిర్దేశం చేసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు వార్డు కార్యాలయంలో అన్ని శాఖల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు, సిటిజన్ చార్టర్ కు అనుగుణంగా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.రోజువారీ సమస్యలు వచ్చినవి రికార్డులు పరిశీలించి పెండింగ్ లో ఉన్నవి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజలను కేంద్రంగా చేసుకొని పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమేష్,వార్డ్ ఇంజనీర్ చంద్రశేఖర్,ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి కాట చేయూత

రామచంద్రాపురం, జూన్ 28 (యదార్థవాది) : ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనందించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. పటాన్ చెరు పట్టణంలోని బండ్లగూడ గ్రామానికి చెందిన వడ్డె గోపాల్ కి ఆక్సిడెంట్ జరిగిన విషయం బండ్లగూడ మాజీ సర్పంచ్ తెలియజేసిన వెంటనే వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి, మార్బ్ కాలనీలోని విద్యార్థి కాలేజీ ఫీజు కట్టడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో వారికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ, మాజీ ఎంపిటిసి నాగమణి,గోపాల్,భాదర్,భూపాల్, ఆనంద్, మోహన్, వినోద్ రెడ్డి, మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు రంగారావు విరాళం అందజేత..

ఎడపల్లి, జూన్ 28 (యదార్థవాది) ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న హిందూ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠాపన కొరకు శ్రీ రంగారావు (సరయు కన్వెక్షన్) గారు 10,111/- విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రంగారావు (సరయు కన్వెన్షన్) గారికి చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ ని కలసిన పొద్దుటూరి వినయ్ రెడ్డి

ఆర్మూర్, జూన్ 28 (యదార్థవాది) రాష్ట్ర బీజేపీ రథ సారథి బండి సంజయ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి మరియు కార్యకర్తలు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com